# తెలుగు వాచకము

## 1వ తరగతి



ఆంధ్ర ప్రదేశ ప్రభుత్వ ప్రచురణము

# తెలుగు వాచకము

## 1వ తరగతి


రచయితలు :

కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ

శ్రీ సంపత్ రాఘవాచార్

ఆచార్య దివాకర్ల వేంకటావధాని



ఆంధ్ర ప్రదేశ ప్రభుత్వ ప్రచురణము

హైదరాబాదు

# జాతీయ గీతము

జన గణ మన అధినాయక జయహే భారత భాగ్యవిధాతా!
పంజాబ సింధు గుజరాత మరాఠా ద్రావిడ ఉత్కల వంగా!
వింధ్య హిమాచల యమునా గంగా ఉచ్ఛల జలధి తరంగా!
తవ శుభనామే జాగే! తవ శుభ ఆశిష మాగే!
గాహే తవ జయ గాథా!
జనగణమంగళ దాయక జయహే భారత భాగ్యవిధాతా!
జయహే! జయహే! జయహే! జయ జయ జయ జయహే!!!

INTERNATIONAL CO-OPERATION YEAR
peace and progress
through co-operation
अन्तर्राष्ट्रीय सहयोग वर्ष

# ప్రతిజ్ఞ

భారతదేశము నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు.

నేను నా దేశమును ప్రేమించుచున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణము. దీనికి అర్హుడనగుటకై సర్వదా నేను కృషి చేయుదును.

నా తల్లి దండ్రులను, ఉపాధ్యాయులను, పెద్దలందరిని గౌరవింతును. ప్రతివారితోను మర్యాదగా నడచుకొందును. నా దేశముపట్లను; నా ప్రజలపట్లను సేవానిరతి కలిగియుందునని ప్రతిజ్ఞ చేయుచున్నాను.

వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందమునకు మూలము.

© Government of Andhra Pradesh, Hyderabad.

*First Published, 1959*

*New Impressions 1960, 1961, 1962, 1963, 1964, 1965, 1966 (corrected)*

*All rights whatsoever in this book are strictly reserved and no portion of it may be reproduced by any process for any purpose without written premission of the copyright owners.*

*Price*. 50 Paise.

Printed in India
at the Andhra Pradesh Text-book Press,
Mint Compound, Hyderabad-22,
Andhra Pradesh.

# పీఠిక

పాఠ్యగ్రంథములు జాతీయముచేయు ప్రణాళికలో తొలిమెట్టుగా నిరుడు ఐదవ తరగతి వాచకములు ప్రకటించితిమి.

ఇపుడు మొదటి వాచకము జాతీయము చేయుచున్నాము. ఈ ఉద్యమ లక్ష్యము, విద్యార్థుల మానసిక వైజ్ఞానికావసరములకు తగిన ఆకర్షణీయమైన పాఠ్య గ్రంథముల నందించుటయే కాని లాభాపేక్ష కాదు. త్రివర్ణ చిత్రములతో పిల్లల మనస్సుల నాకర్షింప గలిగిన వాచకములు లేని కొఱత ఈ వాచక ప్రచురణముచే కొంత తీరునని విశ్వసించుచున్నాము. ఈ వాచకము వర్ణచిత్రములతో ఆకర్షణీయ ముగా ముద్రింపబడినది. ఇందులో వర్ణసమామ్నాయమును, గుణింతమును నేర్పుటలో ఒక క్రమమవలంబింప బడినది. సులభములై ఎక్కువ ప్రచారములో ఉన్న అచ్చులు మొదట ప్రవేశపెట్టబడినవి. గుణింతములోగూడ ఇట్టి క్రమమే పాటించబడినది.

ద్విత్వాక్షరములను, సంయుక్తాక్షరములను బోధించుటకు తగిన మాటల నిచ్చుటయేకాక చివరి పాఠములలో విద్యార్థులు చదువుటకు కొన్ని వాక్యములుకూడ చేర్చితిమి. మహాప్రాణములు చివరిదశలో ప్రవేశపెట్టబడినవి.

బొమ్మలను చూచి చదువు పాఠములు, బాలగేయములు, చక్కని వర్ణచిత్రము లతో జతపఱుపబడినవి. పండితోపాధ్యాయుల అభిప్రాయానుసారముగా వీని నింతకంటె నిర్దుష్టముగను, సర్వాంగసుందరముగను దిద్ది తీర్చుటకు మున్ముందు ప్రయత్నము చేయబడును.

ఈ తెలుగు వాచకములు భాషాబోధన లక్ష్యములను సాధించి, అటు విద్యార్థు లకు, ఇటు ఉపాధ్యాయులకు, అభిమానపాత్రములు కాగలవని విశ్వసించుచున్నాము.

అ ఆ ఇ ఈ ఉ ఊ

ఋ ౠ ఌ ౡ

ఎ ఏ ఐ

ఒ ఓ ఔ

ఁ ం ః

క ఖ గ ఘ ఙ

చ ౘ ఛ జ ౙ ఝ ఞ

ట ఠ డ ఢ ణ

త థ ద ధ న

ప ఫ బ భ మ

య ర ల వ శ ష

స హ ళ క్ష ఱ

అరటి



ఆవు



ఇటిక



ఈగ



ఉడుత



ఊయల



ఎలుక



ఏనుగు



అరటి



ఆవు



ఇటిక



ఈగ



కలము 

గంట 

చక్రము 

చదరము 

జడ



జల్లెడ



డబ్బా



తల



దండ



పలక



బండి



మంచేము



రథము



వంకాయ



శంఖము



సరము



హంస



ఱంపము



క గ చ ౘ జ ౙ

డ త ద ప బ మ

ర వ శ స హ ఱ

చంచ



దండ



కంద



గంప



ం

గంట



తల



పనస



ఊయల



ట-ల-న-య





ఐదు ఔషధము













ఈగ గంట గంప

జడ దండ ఓడ

తల వల

ఈక ఈత

పంట మంట

ఎంత ఎండ

తడక పడక

నడక పడగ

ఈగ తల

ఈత తడక

ఈ గంట ఎంత





పలక పడవ

ఆ - ా

జడ దండ
కంద గంప

జడ దండ
కంద గంప
పడవ నడక
కమల పలక

కమల నడక హంస నడక





చాప　　　　పార

ఆ - ా

తాత　　మామ　　పాప

బావ　　వాన　　నార

పాట　　మాట　　కాయ

తాత మాట　　పాప పాట

ఆ చాప మా చాప

ఆ పాప మామ పాప

ఆ కాయ పనస కాయ





కాకి సంచి

ఇ - ి

| | | |
|---|---|---|
| చలి | బడి | వరి |
| గాలి | బావి | మామిడి |
| కిటికి | గిలక | పిలక |

వరిపంట గాలివాన

మామిడికాయ బడి కిటికి

తాతపిలక బావి గిలక

మామిడి కాయల గంప



ఈగ



పీట

## ఈ - ీ

| | | |
|---|---|---|
| తీగ | బీర | మీద |
| నీడ | సీసా | చీమ |
| మీగడ | చీకటి | దీవన |

| | |
|---|---|
| బావినీడ | బీరతీగ |
| పీటమీద | చలిచీమ |

ఇది కాకి ఈక
ఇది మా బీర తీగ
మా తాత దీవన మంచి దీవన





ఉడుత　　　　గుడి

ఉ - ు

ఆవు　　పాము　　కాలు
ఆకు　　కాటు　　పాలు
రంగు　　నీరు　　పులి
ఎఱుపు　　గురువు　　కుంకుమ

ఆవుపాలు　　పాముకాటు
వాననీరు　　గుడి గంటలు

మీగడ పాలు

కుంకుమ రంగు ఎఱుపు





ఊయల పూలు

ఊ - ూ

పూజ దూడ కూత

గూడు కూర ఊరు

బూడిద దూరము కూతురు

కాకిగూడు దూడకాలు

ఆకుకూర గురువుపూజ

మామ కూతురు పూలదండ

ఇది బూడిదరంగు దూడ

మా తాత ఊరు దూరము

 

ఎలుక నెమలి

ఎ - ె

| | | |
|---|---|---|
| మెడ | చెంబు | జెండా |
| వెండి | పెరుగు | నూనె |
| తెలుగు | తెలుపు | చెఱువు |

| | |
|---|---|
| ఆవుమెడ | నూనెచెంబు |
| తెలుగుమాట | నెమలిఈక |
| మీగడ పెరుగు | చెరువునీరు |

ఇది మా జెండా
మా ఆవురంగు తెలుపు



ఏనుగు



మేక

ఏ - ే

| | | |
|---|---|---|
| పేరు | వేట | చేను |
| తేనె | తేలు | లేదు |
| చేమంతి | దేశము | బేరము |

| | |
|---|---|
| వరిచేను | పులివేట |
| తేనె సీసా | మేకపాలు |
| తెలుగు దేశము | చేమంతి పూలు |

ఆ పాప పేరు సీత
తేలు చాపమీద లేదు





రైలు సైకిలు

ఐ - ై

ఐదు పైరు రైతు

మైలు పైస కైక

హైదరాబాదు

వరిపైరు రైలుబండి

ఐదుపైసలు రైతుచేను

మైలు దూరము సైకిలుగంట

మా ఊరు హైదరాబాదు

ఆ గుడి మైలు దూరము





కొంగ బొంగరము

ఒ - ొ

| | | |
|---|---|---|
| తొడ | పొగ | మొండి |
| దొర | దొంగ | కొండ |
| కొడుకు | తొండము | కొడవలి |

| | |
|---|---|
| వెండికొండ | పొగబండి |
| కైక కొడుకు | బడిదొంగ |
| కొంగమెడ | దొరసైకిలు |

మొండి కొడవలి ఏనుగు తొండము

కొండమీద గుడి



కోడి



టోపి

ఓ - ో

| | | |
|---|---|---|
| కోతి | నోరు | తోక |
| తోట | లోతు | గోరు |
| కోమటి | పోతన | కోపము |

| | |
|---|---|
| దొరటోపి | కోడికూత |
| పూలతోట | తాడలోతు |
| పులిగోరు | కోతితోక |
| కోమటి బేరము | దొరకోపము |

ఈ పూలు బడితోట పూలు



# గౌను

ఔ - ౌ

| | |
|---|---|
| తౌడు | రౌతు |
| చౌక | దౌడు |
| గౌరి | నౌకరు |
| చౌకబేరము | నౌకరుపేరు |

ఆవు తౌడు తినును

దూడ దౌడు తీయును

పాపకు గౌను వేయుము

 

తాళము మిషను

ళ - ష

వేళ

కాళిక

పులివేషము

చీకటివేళ

విషము

వేషము

పామువిషము

కాళికగుడి

పాటకు తాళము వేయుము

ఈ వేళ బడి లేదు



సింహము

ఆహారము—హిందువులు



శంకరుడు

శాలువ—శివుడు



బాణము

వీణ—రాణి

హ - శ - ణ



# ఋషి

ఋ-ృ

మృగము గృహము

మృదువు అమృతము

హృదయము

మా గృహము బడికి దూరము

సింహము మృగములకు రాజు

నెమలి ఈక మృదువుగా ఉండును



బొమ్మకు సరిపోవు మాట చూపుము :—

| | | | |
|---|---|---|---|
| హంస | సైకిలు | కోడి | చేదరము |
| ఱంపము | గౌను | జల్లెడ | వంకాయ |
| నెమలి | మంచేము | ఊయల | బొంగరము |





కుక్క      మొగ్గ

క - ్క      గ - ్గ

అక్క      చుక్క      దగ్గు      బుగ్గ

ముక్కు      చక్కెర      అగ్గి      దగ్గఱ

కుక్కతోక      అరటిమొగ్గ

అక్కగౌను      తాతదగ్గు

కొంగముక్కు      పాలబుగ్గ

బడి దగ్గఱ గుడి

పాప చక్కెర తినును





నిచ్చెన గజ్జెలు

చ-చ్చ జ-జ్జ

పచ్చి కుచ్చు బొజ్జ గజ్జి
కుర్చీ పచ్చడి దర్జీ మజ్జిగ

పచ్చికాయ గజ్జికుక్క
కుర్చీకాలు తాతబొజ్జ
జడకుచ్చులు వెండిగజ్జెలు
బడి నిచ్చెన నీరుమజ్జిగ

మామిడికాయ పచ్చడి





చెట్టు గొడ్డలి

ట - ్ట

డ - ్డ

| | | | |
|---|---|---|---|
| పెట్టె | బుట్ట | బిడ్డ | గడ్డి |
| రొట్టె | గొట్టము | జిడ్డు | గడ్డము |

అగ్గిపెట్టె

అరటిచెట్టు

పూలబుట్ట

పొగగొట్టము

పచ్చిగడ్డి

రైతుబిడ్డ

నూనెజిడ్డు

మేకగడ్డము

మా బడితోటలో మామిడిచెట్టు కలదు





## కత్తెర

త - ్త

అత్త కత్తి

గుర్తు పుస్తకము

కత్తిపీట

దర్జీకత్తెర

కుంకుమ గుర్తు

తెలుగు పుస్తకము

## ఎద్దు

ద - ్ద

పెద్ద ముద్దు

అద్దము శబ్దము

ముద్దుబిడ్డ

పెద్ద అద్దము

రైతుఎద్దు

రైలు శబ్దము

సీత అత్త కైక





కప్ప డబ్బా

ప - ప్ప  బ - బ్బ

చిప్ప ఉప్పు దెబ్బ సబ్బు

తప్పు దుప్పటి కొబ్బరి రిబ్బను

ఉప్పునీరు నూనెడబ్బా

తప్పుమాట కొబ్బరిచిప్ప

కప్పనోరు సబ్బుపెట్టె

తాతదుప్పటి రంగురిబ్బను

కొబ్బరికాయ పచ్చడి



కన్ను



కొమ్ములు

న - ్న

మ - ్మ

అన్న గిన్నె

అన్నము వెన్నెల

పాలగిన్నె

నెమలికన్ను

వరిఅన్నము

అమ్మ తమ్ముడు

గుమ్మడి చర్మము

ఆవుకొమ్ము

గుమ్మడితీగ

పులిచర్మము

అమ్మ తమ్ముడు మామ





పొయ్యి చక్రము

య - ్య

ర - ్ర

| | | | |
|---|---|---|---|
| చెయ్యి | పద్యము | తండ్రి | రాత్రి |
| సూర్యుడు | నన్నయ్య | చంద్రుడు | వ్రాసెను |

నన్నయ్య పద్యములు వ్రాసెను

పద్యములు వ్రాసిన వానిని కవి అందురు

నన్నయ్య పెద్దకవి

తెలుగు పద్యములు ఇంపుగా ఉండును

నాకు పది పద్యములు వచ్చును





# పిల్లి దువ్వెన

**ల - ్ల** **వ - ్వ**

| | | | |
|---|---|---|---|
| తల్లి | చెల్లెలు | అవ్వ | బువ్వ |
| పిల్లవాడు | గొల్లవాడు | నవ్వు | ఈశ్వరుడు |

మా తమ్ముడు వెండి గిన్నెలో బువ్వ తినును. అన్న పుస్తకములో నెమలి కన్ను ఉన్నది. చెల్లెలి గౌను దర్జీ తెచ్చెను. మా తల్లికి కోపము లేదు. మా తండ్రి మాటలకు అమ్మ నవ్వును.





గుఱ్ఱము

బస్సు

ఱ - ్ఱ

స - ్స

మఱ్ఱి వెఱ్ఱి

ఎఱ్ఱన

మఱ్ఱిచెట్టు

వెఱ్ఱివాడు

ఎఱ్ఱనకవి

వయస్సు తపస్సు

సర్కస్సు

ఋషితపస్సు

పెద్దవయస్సు

సర్కస్సు ఏనుగు

అది మా ఊరి బస్సు

గుఱ్ఱము బండిని లాగును

ఈశ్వరుని గుడిదగ్గఱ మఱ్ఱిచెట్టు ఉన్నది



# పళ్ళెము

ళ - ‿ౢ

| | |
|---|---|
| కాళ్ళు | కళ్ళెము |
| బిళ్ళ | గుగ్గిళ్ళు |
| వెండిపళ్ళెము | ఆవుకాళ్ళు |
| సబ్బుబిళ్ళ | గుఱ్ఱపు కళ్ళెము |

ఆవుకు నాలుగు కాళ్ళు
గుఱ్ఱము గుగ్గిళ్ళు తినును
సబ్బుబిళ్ళ పెట్టెలో ఉన్నది



శంఖము



మేఘము



పింఛము



ఝషము

ఖ-ఘ-ఛ-ఝ



కంఠము



ఢంకా



రథము



ఔషధము

ఠ-ఢ-థ-ధ



సీతా
ఫలము



స్తంభము



ద్రాక్ష

ఫ - భ - క్ష

# బొమ్మలను చూచి చదువుము



ను పట్టును



ని లాగును



ను తినును



ని కాయును



ను చంపును

# పొడుపు కథలు



గోడమీది బొమ్మ
గొలుసుల బొమ్మ
వచ్చిపోవువారికి
వడ్డించు బొమ్మ



చింపిరి చింపిరి గుడ్డలు
ముత్యాలవంటి బిడ్డలు



పైనొక పలక
క్రిందొక పలక
పలకల నడుమ
మెలికల పాము

# చందమామ (పాట)



చందమామరావే – జాబిల్లి రావే
కొండఎక్కిరావే – కోటివేలు తేవే
బండిమీదరావే – బంతిపూలు తేవే
తేరుమీదరావే – తేనెపట్టు తేవే
పల్లకిలోరావే – పాలుపెరుగుతేవే
పరుగెత్తిరావే – పనసపండు తేవే
అన్నిటినితేవే – అబ్బాయి కీయవే

# తారంగం తారంగం



తారంగం! తారంగం!
తాండవకృష్ణా! తారంగం!
వేణునాదా! తారంగం!
వేంకటరమణా! తారంగం!

# వానా వానా వల్లప్ప



వానా వానా వల్లప్ప
చేతులు చాచు చెల్లప్ప
తిరుగు తిరుగు తిమ్మప్ప
తిరుగలేను నరసప్ప

# వెన్న దొంగ (పాట)



తలలో పూవులు
మెడలో పూసలు
మొలలో గజ్జెలు
పిల్లనగ్రోవి
నల్లని రూపు
అల్లరి పిల్లడు
ఎవరో! ఎవరో!

తలలో పూవులు
మెడలో పూసలు
మొలలో గజ్జెలు
పిల్లనగ్రోవి
నల్లని రూపు
అల్లరి పిల్లడు
ఎవరా! ఎవరా!
వెన్నదొంగ

# చెమ్మ - చెక్క



చెమ్మ చెక్క - చేరడేసి మొగ్గ
అట్లుపోయంగ - ఆరగించంగ
ముత్యాలచెమ్మచెక్క - ముగ్గు లేయంగ
రత్నాలచెమ్మచెక్క - రంగు లేయంగ
పగడాలచెమ్మచెక్క - పందిరేయంగ
సుబ్బరాయని పెండ్లి
చూచి వత్తము రండి!
మన ఇంటిలో పెండ్లి
మళ్ళీ వత్తము రండి

# బుజ్జి పిట్ట



బుజ్జి పిట్ట బుజ్జి పిట్ట
తుజ్జు మన్నది
పడమ టింటి కాపురమ్ము
చేయు నన్నది
అత్త ఇచ్చిన కొత్త చీర
కట్ట నన్నది
మామ తెచ్చిన మల్లెమొగ్గ
ముడువ నన్నది
మగని చేత మొట్టికాయ
తింటా నన్నది

# చేప కథ

అనగా అనగా ఒక రాజు.
ఆ రాజుకు ఏడుగురు కొడుకులు.
ఏడుగురు కొడుకులు వేటకు పోయిరి.
ఏడు చేపలు తెచ్చి ఎండవేసిరి.
అందులో ఒక చేప ఎండలేదు.
"చేపా! చేపా! ఎందుకు ఎండలేదు?"
"గడ్డిమోపు అడ్డము వచ్చినది."
"గడ్డిమోపా! గడ్డిమోపా! ఎందుకు అడ్డము వచ్చినావు?"
"ఆవు నన్ను మేయలేదు."
"ఆవా! ఆవా! ఎందుకు మేయలేదు?"
"గొల్లవాడు మేపలేదు."
"గొల్లా! గొల్లా! ఎందుకు మేపలేదు?"
"అవ్వ బువ్వ పెట్టలేదు."
"అవ్వా! అవ్వా! ఎందుకు బువ్వ పెట్టలేదు?"
"పిల్లవాడు ఏడ్చినాడు."
"పిల్లవాడా! పిల్లవాడా! ఎందుకు ఏడ్చినావు?"
"చీమ కుట్టినది."
"చీమా! చీమా! ఎందుకు కుట్టినావు?"
"నా బంగారుపుట్టలో వ్రేలు పెట్టిన కుట్టనా?"

ఆంధ్ర ప్రదేశ పాఠ్యగ్రంథముల ముద్రణాలయమున ముద్రితము, హైదరాబాదు
Printed in PHOTO OFFSET